...చ్చుచున్నది! వచ్చుచున్నది!!

...త్వరలో తయారై ఆంధ్రదేశమం దాబాలగోపాలము

నానందాబ్ధి నోలలాడింప

## నెల్లూరు కుబేరాఫిలిమ్సువారి

# భక్తమార్కండేయ



లేక చిరంజీవి

డైరెక్టరు
చిత్రపు నారాయణమూర్తి బి. ఎ.

కవి.
విశ్వనాథ కవిరాజు

ఆర్టు డైరెక్టరు
టి. వి. యస్. శర్మ

గానము
డి. గోపాలరావు
కె. గున్నయ్య



జి. రాధాకృష్ణయ్య— జి. యస్. స్వామి, గగ్గయ్య
రావిప్రోలు సుబ్రహ్మణ్యం—రామకృష్ణశాస్త్రి
శ్రీరంజని, శాంతకుమారి.

# సహకారోద్యమము ప్రభుత్వమువారి కీలుబొమ్మ

ప్రభుత్వ రాజకీయానుకూలములకు అనుకూలముగ నడుచుచున్నది.

(ఒక రాజకీయ విద్యార్థి)

చాలకాలము వ్యవసాయమునందే యాధార పడు మనదేశమందు సహకారోద్యమము నడుప బడిన పద్ధతులందుపోక, పోవలసిన సమర్థ మార్గమై పోక, కేవలము పెట్టుబడిదారీ పద్ధతు లనే యనుకరించి చిన్న రైతులను పెద్దభూస్వాము లాక్రమించుటకు కింకా సహాయకారిగా నుండు టకే కల్గినది. దీనిపూర్వ మనము రూపొందింపవలె నని సహకారోద్యమచరిత్ర గాంచెను రూపొందింప వలెను.

సహకారోద్యమము మనదేశములో ప్రవేశ పెట్టినది ప్రభుత్వమువారు. ఋణదాతల యొత్తిడి కోర్వజాలక ఋణగ్రస్తులు తిరుగుబాటును చాల చోట్ల చేసిరి. కొన్నిచోట్ల ఋణదాతల పుస్తక ములు, ప్రోనోట్లు, తదితర కాగితములను యీ తిరుగుబాటుదార్లు కాల్చివేసిరి. యీ ఋణదాతల హత్యచేసిరి. యిట్టివిధమగు తిరుగుబాట్లు రాకుండ చేయుటకు కల్పింపబడిన పద్ధతులలో సహకారోద్య మము ఒకటి. అందువలన దేశములో ప్రజా బాహుళ్యముయొక్క దీనస్థితిని నిర్మూలముచేయుటకై సమకట్టు తిరుగుబాట్లను రాకుండచేయుటకు యీ యుద్యమము స్థాపింపబడినది.

యీయుద్యమము యిట్టి రాజకీయానుకూల ములకు నిర్మింపబడియుండుటచేతనే యీయుద్య మము ప్రభుత్వమువారియొక్క నిరంకుశత్వము కాని, ప్రజాసామాన్యముయొక్క శక్తి గాని, వారియభి ప్రాయముగాని ఏవిధముగనైన వ్యక్త మగుటకు ఎన్నడో యాటంకములు పెట్టుచు న్నారు. యింతవరకును జరిగిన సహకారోద్యమ చరిత్ర పూర్తిగ పరిశీలించినయడల అచ్చట రెండు ముఖ్యగమనములు మనకు తెలియగలవు. ఒకటి ప్రభుత్వమువారికిని, ప్రజలకును, యీసంస్థలను నడుపుటలో ఎవరికధికారముగలదు యను సమస్య తప్పుటయు, మహాబలముగల సామ్రాజ్యమునకు ప్రతినిధులగానున్న యీ ప్రభుత్వోద్యోగుల కున్నయధికారము, నిరంకుశత్వమే పైచేయి గాయుండుటయును గావనగును. రైతుకీయుద్య మము నిర్మింపబడినదనునది పైమాట. లోపల జరుగునది ప్రభుత్వమువారి నిరంకుశత్వము ప్రయో గించి వారిరాజకీయానుకూలములకు యీయుద్య మము నడుపుట జరుగుచున్నది. యిది యీవిధ ముగ నుండి ప్రభుత్వనిరంకుశత్వము విచ్ఛిన్నము యొకవంక నడచుచుండ, పెట్టుబడిదార్లు పెద్ద భూస్వాములును యీ యుద్యమము నాధారగా పట్టుకొని దానివలన తాము చిన్నభూస్వాముల పైనను వ్యవసాయకూలీలపైనను చెలాయించు నిరంకుశత్వమును హెచ్చుచేయుచున్నారు. అందు వలన యీసహకారోద్యమము బ్రిటిషుసామ్రాజ్య సుస్థిరత్వమునకును పెట్టుబడిదార్లయొక్కయు పెద్ద భూస్వాములయొక్కయు నిరంకుశత్వము నకు తోడ్పడుచున్నది. కాని సామ్రాజ్యతత్వము గాని, పెద్దభూస్వామిపద్ధతిగాని కేవల మభివృద్ధి నిరోధకములు. యిట్టి పైయభివృద్ధి నిరోధక పద్ధతు లకు అనగా సామ్రాజ్యతత్వమునకును, పెద్ద భూస్వామి యాధిపత్యమునకు యనుసరించు యీ సహకారోద్యమ మభివృద్ధి నిరోధకముగాక యెట్లుండును? అందువలన యీ రెండుపద్ధతుల ఎన్నాళ్లీ యుద్యమము పైవారి యధికారమును చెలాయించునో యన్నాళ్లును యీయుద్యమము యొక్క లాటకమును నిరంకుశత్వమును నిల్చి యుండును. యీపద్ధతులలో రైతులు చేయవలసిన కేవలమైన సామ్రాజ్యతత్వమును తీసివేసి స్వతంత్ర మును నెలకొల్పుటయు పెద్ద భూస్వామిపద్ధతి పోయి కృషిచేయువారికే భూమిపై సర్వహక్కు లను కల్గియుండునట్టి పద్ధతిని తీసికొనివచ్చుటయు రెండు ముఖ్యోద్దేశములు. కాని ప్రస్తుతము మన రైతులకోర్కెలు యీసహకారోద్యమ విషయము లో ఎట్టివో తెలుపవలెను. యివి (1) ప్రస్తుతము సహకారోద్యమచట్టము రద్దుకావలెను. (2) ప్రజా స్వామికమునకు పూర్తి యవకాశములిచ్చునట్లు క్రొత్తచట్టము నిర్మింపవలెను. యివి యిట్లుండ, రైతుసంఘములవారు తీవ్రముగా ప్రచారముచేసి, కేవలము కృషీవలులును వ్యవసాయకూలీలును యీ సహకారసంస్థలలో పాల్గొనునట్లు చేయ వలెను. యీ సహకారసంస్థలలో రైతుసంఘము లవారును వ్యవసాయకూలీల సంఘమువారును హెచ్చుగా పాల్గొనునట్లుచేసి పెద్దభూస్వాములు చిన్నరైతుల నణగద్రొక్కుటకే సహకారసంఘ ములు యిచ్చుచుండిన యవకాశములు పూర్తిగ నశింపవలెను. యీవిధముగ యీసహకారసంస్థలు కేవలము కర్షకులయొక్కయు పారిశ్రామికవర్గము యొక్కయు సంస్థలుగా మారవలెను. అప్పుడే యీ సహకారసంస్థలు రైతుసంస్థలై రైతులశ్రే యోభివృద్ధికి తోడ్పడగలవు

చాలదేశములలో సహకారోద్యమము ప్రజల యున్నతోద్యమములకు తోడ్పడుచున్నది. లోక కాంతికిని ఫాసిజము నెదుర్కొనుటకును స్పె యిను, చైనాలకు సహాయముచేయుటకును ఎంత యో తోడ్పడుచున్నది. మనదేశములో సహకా రోద్యమము కేవలము ప్రభుత్వమువారి కీలుబొమ్మ యైనది. దీనిని ప్రజాస్వామికముగాచేసి యున్నతా దర్శములకనుసరించునట్లు చేయుటకు కృషీవ లులు తమసంఘబలమును వృద్ధిచేసికొనవలెను. తమ కును పెద్ద పెట్టుబడిదార్లకును పెద్దభూస్వాముల కును గల వ్యతిరిక్తత గుర్తెరుగవలెను. యీభేద ములపై యాధారమగు రైతుసంఘములవారే సహకారసంఘములలో పాల్గొనవలెను. వారు సరిగా సహకారసంఘములలో తమపలుకుబడిని సంపాదించినయడల సహకారోద్యమము కూడ అభివృద్ధికరమగు యుద్యమములలో పాల్గొ నుటకుగాని రైతుయొక్క యార్థికావస్థను బాగు చేయగల్గుట కవకాశము పొందియుండుటగాని తగు పరిస్థితులు కలుగగలవు.

---

## ఋణనివారణ చట్టము.

మే 22 వ తేదీనుండి మదరాసు రాజధాని యందంతటను అమలులోనికివచ్చెను. దీనికి సంబం ధించిన నిబంధనలను గావించుటను గురించి ప్రభు త్వమువారు ఆలోచించుచున్నారు.

* * *

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్,

ఈసంవత్సరమున బళ్ళారిజిల్లా తుంగభద్రా పట్టణమున జరుగును. ఏప్రిల్ 8 వ తేదీ జిల్లాకాంగ్రెస్ కమిటీల ప్రథమ సమావేశమున సభాధ్యక్షుల నెన్నుకొనవలెను.

---


కావలెను.

## ప్రెసిడెన్సి ప్రావిడెటు

అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెని, లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు : బొంబాయి — స్థాపితం 1924)

జీవిత ఆదాయం రు 8 లక్షలకు పైగా — జారీచేసిన పట్టాలు 40 వేలు మించినది

సంవత్సర ఆదాయం రు 2½ లక్షలు మించినవి.

రు 50 వేలకు పైగా క్లెయిములు చెల్లించ బడినవి.

15, 18, 20 యేండ్ల యెండోమెంటు పాలసీలు, యావజ్జీవిత లిమిటెడ్ పాలసీలు 15, 20 సంవత్సరములకు మగవారికి, ఆడవారికి 45 సంః వయస్సు వరకు జారీచేయబడును. నెల 1 కి ప్రీమియంరు రు 1 మాత్రమే. మెడికల్ పరీక్ష లేదు.

నమ్మిక మైనట్టియు చురుకైనట్టియు ఏజంట్లు కావలెను.

వివరములకు:— యిన్స్పెక్టరు, 269 రంగనాయకులపేట, నెల్లూరు.

సూపరింటెండెంటు, బృందావనగార్డన్సు, ఇబ్రహిం కాలనీ ఎగ్మూరు, మద్రాసు.

## హిమాలయన్ మొమ్మయి స్పెషల్ క్వాలిటి (రిజస్టర్డు)

ప్రపంచ సుప్రసిద్ధిగాంచిన గొప్ప ఔషధ—టానిక్ రాజము.

రోగవిముక్తి, రక్తవృద్ధి, దేహపుష్టి, నరపటుత్వము, ఇంద్రియ పుష్టిదనము, మరియు సుఖసంబధమైన వ్యాధులకు సంజీవితుల్యము— బుడ్డి 1 కి రు 1—8—0 (మూడు వారములకు.)

నెల్లూరు ఏజంటు: ది ఆర్యన్ ఫార్మసి (జండుఫార్మసి) ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఋషీ్యపతిక్ పండిత డాక్టర్ పి. వి. యస్. రావు శ్రీ పరమహంస మెడికల్ హాల్, బెజవాడ.

## మంచిహోటాట- లెక్కడ బాబూ?

నెల్లూరు—ట్రంకు రోడ్డులో నల్లపరెడ్డి సుబ్బారెడ్డి భవనంలో—

!

కోమలవిలాస్

అనేహోటల్ అన్నివిధాలా సౌకర్యంగా- శుచిగా- ఆరో గ్యంగా ఉంటుందని ప్రజ లంటారు.

భోజనం

ఫలహారాలు

—శీతలోశీయడపేగాదు!

ఆదరం- వినయ- విధేయతలుగూడా అక్కడే ఉన్నవని ప్రజాభిమతం—

వచ్చుచున్నది!




★

నెల్లూరు క్రొత్తహాలుకు
ఉగాదినాడు వచ్చుచున్నది

రో హి ణీ వా రి

# గృహలక్ష్మి

వంటి తెలుగుటాకీ రాలేదని ప్రజలూ, ప్రముఖులూ, మంత్రి ముఖ్యులూ,
పత్రికాలోకమూ ప్రశంసించిన చిత్రము.

సంఘ సంస్కారమున కింతగా ఫిలిమును సాధనముగా చేసికొన్న చిత్రము లేదు

...ంబ గృహలక్ష్మి పాతివ్రత్య ప్రదర్శనము, కాంచనమాల శృంగార విలాస విభ్రమాలు, నాగయ్య దేశాభిమాన పూరిత సందేశాలు,
రామానుజాచారి సహజాభినయ ప్రౌఢి, సర్వజనానంద సంధాయకములు—తదితర నటబృందముకూడ ఆరితేరినచేతులు.

మద్రాసు, బెజవాడ, గుంటూరు, బెంగుళూరు కాకినాడ నగరములలో అసంఖ్యాక ఆంధ్ర మహాజనుల
ఆదరణనంది ప్రశంసింపబడుతున్నది.

## నెల్లూరు మండలప్రజలు ఈచిత్రమును దర్శించి

కాంగ్రెస్ ప్రారంభించిన మద్యపాన నిషేధోద్యమునకు తోడుపడరా?

ఇది కళాపోషణ! : సంఘ సంస్కారము!

చూడండి! ఆనందించండి!!

For Details:— **Rohini Pictures,**
*43, Acharappan Street,*
*MADRAS.*

*Production At:*
Karthikeya Films
*MADRAS.*